సాక్షి ములుగు

బుధవారం । 16 । ఆగస్టు । 2023



కేంద్ర పురావస్తుశాఖ నిర్లక్ష్యం..

కేంద్ర పురావస్తుశాఖ అధికారుల నిర్లక్ష్యంతో చారిత్రక ఖిలావరంగల్ మధ్యకోట శిల్పాల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరలేదు. - 8లో▸



పోడు రైతుల కల నెరవేర్చిన సీఎం కేసీఆర్

పోడు రైతుల కలను నేరవేర్చిన ఏకైక సీఎం కేసీఆర్ అని వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి అన్నారు. - 9లో▸

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం $31^0/24^0$

జిల్లాలో ఉదయం వాతావరణం సాధారణ పరిస్థితిలో ఉంటుంది. మధ్యాహ్నం కాస్త ఎండగా ఉండి, రాత్రి సమయంలో అక్కడక్కడా చిరు జల్లులు పడే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

నేడు కేయూ బంద్

కేయూ క్యాంపస్ : తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న తెలంగాణ స్టేట్ యూనివర్సిటీ అధ్యాపకుల సంఘం పిలుపు మేరకు బుధవారం కాకతీయ యూనివర్సిటీ బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఆ అసోసియేషన్ జాక్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 100 రోజులుగా వివిధ నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, దీక్షలు చేపట్టామని ప్రజాప్రతినిధులకు కూడా వినతిపత్రాలు సమర్పించామని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీలోనూ పలువురు ఎమ్మెల్యేలు ప్రస్తావించినా ప్రభుత్వంనుంచి స్పందన లేదని తెలిపారు. కాంట్రాక్టు లెక్చరర్లకు అకుట్, పార్ట్‌టైం అధ్యాపక, వివిధ విద్యార్థి సంఘాలు మద్దతునివ్వాలని కోరారు.

నగరానికి నేపాల్ మేయర్ల బృందం



వరంగల్ అర్బన్: వరంగల్ మహా నగరంలో శానిటేషన్ విధానాల అధ్యయనానికి నేపాల్‌కు చెందిన 26 మందితో కూడిన మేయర్ల బృందం మంగళవారం సాయంత్రం వచ్చింది. బృందం సభ్యులు నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. కొత్తగా అమలుచేస్తున్న విధానాలపై మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాలతో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం



విద్యారణ్యపురి: ఐక్య ఉద్యమాలతోనే ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కారం అవుతాయని ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన హనుమకొండ, వరంగల్ జిల్లాల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. కేజీబీవీల్లోని ఉద్యోగుల, ఉపాధ్యాయులకు బేసిక్ పే ఇవ్వాలన్నారు. బదిలీల, పదోన్నతుల, పండితుల కోర్టు కేసులకు సంబంధించి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సోమశేఖర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎం.సదాశివరెడ్డి, వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీ బద్దం వెంకటరెడ్డి, ఉభయ జిల్లాల కమిటీ బాధ్యులు సి.సుజన్‌ప్రసాద్‌రావు, సిహెచ్.లింగారావు, కె.రమేష్, సీఎస్‌ఆర్ మల్లిక్, ఎస్.శ్రీనివాస్, డి.రవీందర్, కె.సదానంద్, కె.నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి



భూపాలపల్లి రూరల్: వరద బాధితులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రవీందర్ అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రొఫెసర్లు మంగళవారం మోరంచపల్లి గ్రామంలో పర్యటించారు. నలుగురు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. 20 చెంచు కుటుంబాలకు దుస్తులతో పాటు నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లకిడె కమలబాయి-వెంకన్న, రిటైర్డ్ ప్రొఫెసర్లు ఎర్రగట్టు స్వామి, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

శివాలయంలో చోరీ

భూపాలపల్లి అర్బన్: జిల్లాకేంద్రంలోని లారీ అసోసియేషన్ సమీపంలోని శివాలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. ఆలయం ఇన్‌చార్జ్ లతాదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు రెండు గేట్ల తాళాలు పగులకొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. ఆలయంలోని అమ్మవారి మెడలోని మంగళసూత్రం, బీరువాలోని వెండి ఆభరణాలు, హుండీలోని డబ్బులను ఎత్తుకెళ్లారు. సుమారు రూ.40వేల విలువగల వస్తువులు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

విద్య, వైద్యంలో ముందంజ..

వరద బాధితులకు సాయం అందించడంలో అధికారుల తీరు ప్రశంసనీయం

- అర్హులందరికీ 'గృహలక్ష్మి'
- సీఎం కేసీఆర్‌కు జిల్లాపై ప్రత్యేక మక్కువ
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ప్రభుత్వ విప్ ప్రభాకర్‌రావు



జాతీయ జెండాతో..



ప్రభుత్వ విప్ ప్రభాకర్‌రావుకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న కలెక్టర్

ములుగు: విద్య, వైద్య రంగంలో జిల్లా ముందంజలో ఉందని ప్రభుత్వ విప్ ఎంఎస్. ప్రభాకర్ రావు అన్నారు. అన్ని శాఖలకు సమన్యాయం చేస్తూ నిధులు కేటాయిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందని తెలిపారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభాకర్‌రావు పంద్రాగస్టు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గాష్ ఆలం ఆధ్వర్యంలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులు బాసాని నారాయణ, చిందం రాజమల్లుకు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో చిక్కుకుపోయిందన్నారు. నేటి బీఆర్‌ఎస్ ప్రభుత్వ పరిపాలనలో వ్యవసాయ రంగానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని తెలిపారు. జిల్లాలో రైతు బంధు పథకం ద్వారా నేటి వరకు 83,448 మందికి రూ.63.99కోట్లు ఆయా రైతుల ఖాతాలలో జమ అయ్యాయని తెలిపారు. దీంతో నిరాశతో కొట్టుమిట్టాడే రైతుల్లో తిరిగి



పరేడ్‌లో పాల్గొన్న ప్రభాకర్‌రావు

ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైందన్నారు. జిల్లాలో రైతుబీమా పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 1,009 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున రూ.50.45 లక్షలు అందించామని వివరించారు. పేద ప్రజల ఆకలి బాధలు తీర్చేందుకు ఆహారభద్రత పథకం ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో 91,595 కార్డులు జారీ చేసి 2,54,596మంది నిరుపేదలకు బియ్యం, ఇతర సరుకులను ఈ పాస్ యంత్రాల ద్వారా అందిస్తున్నామని వివరించారు. వానాకాలం, యాసంగి పంటల కొనుగోలుకు 165 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 67,916 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతులకు రూ.138.62 కోట్లు చెల్లించినట్లు వివరించారు.



మాట్లాడుతున్న ప్రభాకర్‌రావు



పిరమిడ్ ఆకారంలో విన్యాసం



జెండా ఆవిష్కరిస్తున్న ఎంఎస్ ప్రభాకర్‌రావు

జిల్లాపై సీఎంకు ప్రత్యేక అభిమానం

మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాపై అభిమానంతో ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య కళాశాలను, విశ్వవిద్యాలయాన్ని కేటాయించారని తెలిపారు. పేద ప్రజలకు ఉచితంగా 134 రకాల వైద్య పరీక్షలు చేసేందుకు రూ.5.25కోట్ల ఖర్చుతో జిల్లా కేంద్రంలో డయాగ్నస్టిక్ హబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. పేద రోగులెవరూ ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ వైద్య సేవలందించడానికి డాక్టర్లను, సిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జూలై మాసంలో 776.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందని, పెద్ద ఎత్తున జంపన్నవాగుకు వరదలు రావడం వల్ల జిల్లాలోని మేడారం, కొండాయి, మల్యాల, దొడ్ల, బూర్గుపేట గ్రామాలతో పాటు పలు ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వివరించారు. ఎవరూ ఊహించని సంఘటనకు ప్రభుత్వ అధికారులు, పోలీస్ యంత్రాంగం వెంటనే స్పందించి 23మంది సభ్యుల ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందంతో పాటు డీడీఆర్‌ఎఫ్ బృందాలు చాకచక్యంగా వ్యవహరించాయని అన్నారు. ఎలిశెట్టిపల్లిలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులను, ముత్యంధార పర్యాటకులను, జంపన్న వాగు ఉధృతికి మేడారం, కొండాయి, ప్రాజెక్ట్ నగర్ లోతట్టు ప్రాంతాల్లో రెస్క్యూ కార్యక్రమాలు చేపట్టిన యంత్రాంగం 6,372 మంది గ్రామస్తులను రక్షించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 52 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. బాధితులకు 3 పూటల నాణ్యమైన ఆహారం అందించినట్లు తెలిపారు. వరద ప్రభావం తగ్గిన తరువాత గ్రామాల్లో పాడైన రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేసి రవాణా వ్యవస్థను పునరుద్ధరించినట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా పనులు చేపట్టినట్లు వివరించారు. గ్రామాల్లో ఉన్న ప్రతీ ఇంటిని గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా శుభ్రం చేయించామని వివరించారు. భారీ వర్షాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున వారి కుటుంబసభ్యులకు అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గాష్ ఆలం, అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.వేణుగోపాల్, ఆర్డీఓ కె.సత్యపాల్ రెడ్డి, ఏఆర్ అదనపు ఎస్పీ సదానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, ఎంపీపీలు గంగ్రకోట శ్రీదేవి, సూడి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీలు రుద్రమదేవి, తుమ్మల హరిబాబు, వైద్యాధికారి అప్పయ్య, డీసీఓ సర్దార్ సింగ్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డీఏఓ గౌస్ హైదర్, డీపీఆర్‌ఓ రఫిక్, సీపీఓ ప్రకాష్, డీఈఓ పాణిని, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, డీడబ్ల్యూఓ ప్రేమలత పాల్గొన్నారు.

ఉత్తములకు ప్రశంస పత్రాలు - వివరాలు 8లో▸

పంద్రాగస్టు వేడుకలు

ములుగు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కోర్టు ఆవరణలో జడ్జి పీవీపీ లలిత శివజ్యోతి, జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, వైద్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగ్రకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి



జెండా వందనం చేస్తున్న నాగజ్యోతి



జెండా ఎగురవేస్తున్న డీఎంహెచ్‌ఓ అప్పయ్య



జెండా వందనం చేస్తున్న ఎంపీపీ

మహిళలకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షల అనంతరం మహిళలతో వైద్యులు



ఎదిరలో వైద్యాధికారి భవ్యశ్రీ, సిబ్బంది

ఏటూరునాగారం: మండల పరిధిలోని చెల్పాక (రొయ్యూర్) పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళా క్లినిక్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యురాలు సుమలత తెలిపారు. 8 రకాల పరీక్షలు చేసి వారికి అవగాహన కల్పించినట్లు వివరించారు. మహిళల్లో ఉన్న అనారోగ్య సమస్యలను వెంటనే గుర్తించి చికిత్స పొందితే వారి ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మౌనిక, ఛాముండేశ్వరి, సీహెచ్‌ఓ శారద, సూపర్‌వైజర్ కమల, ఏఎన్‌ఎంలు ఆదిలక్ష్మి, పావని, సమ్మక్క, సుజాత, సులోచన, గీత, సుగుణావతి పాల్గొన్నారు.

ఎదిరలో 42మందికి..

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర ఆరోగ్య మహిళా కేంద్రంలో మహిళలకు వైద్య పరీక్షలను వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 42 మంది మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించి వారి వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించారు. సేకరించిన రక్త నమూనాలను ములుగు ఏరియా వైద్యశాలకు పంపించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ గద్దెపై జాతీయ జెండా ఆవిష్కరణ

ఎస్ఎస్ తాడ్వాయి: నిబంధనలకు విరుద్ధంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఘటన మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా టీడీపీ జిల్లా నాయకుడు దేవా నాయక్ పార్టీ గద్దెపై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఇది చూసిన పలువురు తప్పుపట్టారు. జాతీయ జెండాను త్రివర్ణ రంగులతో కూడిన గద్దెపై ఎగురవేయాల్సి ఉండగా పార్టీ గద్దెపై ఎగురవేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ విషయంపై ఆయనను అడుగగా గద్దె ఏదైనా జాతీయ జెండానే ఎగురవేశామని, కావాలని ఉద్దేశ్యపూర్వకంగా మాత్రం అలా చేయలేదన్నారు.



జాతీయ జెండా ఎగురవేస్తున్న దేవా నాయక్

11 మందిపై చీటింగ్ కేసు

సాక్షి ఎఫెక్ట్..

ములుగు రూరల్: అసైన్డ్, వ్యవసాయ భూములకు ఇంటి నంబర్లు శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. ఈ నెల 4న కథనం ప్రచురితం కావడంతో పంచాయతీ కార్యదర్శి తన యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ తస్కరణకు గురైందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్సై వెంకటేశ్వర్ విచారణకు ఉన్నతాధికారుల ఫిర్యాదు కోరగా మంగళవారం మండల పంచాయతీ అధికారి ఎండి రహీమొద్దిన్ ఫిర్యాదు చేశారు. బండారుపల్లి శివారులో అసైన్డ్ భూములకు ఇంటి నంబర్ కేటాయించడంతో పాటు మరో పది ఇంటి నంబర్లు ఈ పంచాయతీ పోర్టల్‌లో అదనంగా ఉన్నాయని, కార్యదర్శి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ వినియోగించి అక్రమంగా ఇంటి నంబర్లు నమోదు చేసుకున్న నక్క రాజు, జక్కుల రాజమౌళి, మాలె శ్రీదేవి, వేముల సాంబయ్య, నూకల రాధమ్మ, దేవేందర్, బానోత్ విక్రమ్‌కుమార్, తాళ్ల దిలీప్, ఎం. ప్రేమ్‌చంద్, తౌటం భాగ్యం, తౌటం సారంగం 11మందిపై చీటింగ్ కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

గిరిజనుల అభివృద్ధే ఐటీడీఏ లక్ష్యం

- వరద బాధితులకు రూ.27లక్షల నిత్యావసర సామగ్రి పంపిణీ
- మేడారం మహాజాతరకు రూ.75కోట్లతో ప్రతిపాదనలు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ఐటీడీఏ పీఓ అంకిత్

ఏటూరునాగారం: గిరిజనుల అభివృద్ధే ఐటీడీఏ లక్ష్యంగా పెట్టుకుందని పీఓ అంకిత్ అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండాను పీఓ ఎగురవేశారు. ముందుగా స్కౌట్ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన పీఓను వేదిక వద్దకు స్వాగతించగా పోలీస్ బృందం పరేడ్ నిర్వహిస్తూ సెల్యూట్ చేసింది. ఈ సందర్భంగా అధికారులకు ఆయా పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు, ప్రజాప్రతినిధులకు పీఓ తన సందేశాన్ని తెలియజేశారు. ఇటీవల భారీ వరదల సమయంలో ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలతో కలిసి క్షేత్రస్థాయిలో లోతట్టు ప్రాంతాల్లో పర్యటించినట్లు తెలిపారు. రూ. 27 లక్షల నిత్యావసర సరుకులను వరద బాధిత గ్రామాలైన ఎలిశెట్టిపల్లి, కొండాయి, మల్యాల, కాల్వపల్లి, మేడారం గ్రామాల్లోని వరద బాధితులందరికీ అందించినట్లు వివరించారు. వరదల కారణంగా నష్టపోయిన గిరిజన కుటుంబాలకు తక్షణ సహాయం కింద ట్రైబల్ రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా 300 మందికి దాదాపు రూ. 21 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. వర్షాకాలం పూర్తిగా తగ్గేవరకు ముంపు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించి వారికి మెరుగైన వైద్యం అందించడమే కాకుండా శానిటేషన్, క్లోరినేషన్‌పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

మహాజాతరకు రూ.75 కోట్లు

ప్రతీ రెండేళ్లకోసారి తాడ్వాయి మండలం మేడారం 2024లో నిర్వహించే సమ్మక్క- సారలమ్మ మహాజాతరకు 21 శాఖల ద్వారా జరిగే అభివృద్ధి పనులను అంచనావేసి రూ.75 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. 2022–23 విద్యా సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గిరిజన పాఠశాలలు, కళాశాలల్లో బాలురు 11,859, బాలికలు 11,733 మంది విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. కాగా 26 గురుకుల విద్యాసంస్థల్లో 10,528 మంది గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గిరిజనులు, ఇతరులు మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు మెరుగైన డయాలసిస్ అందించడానికి తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఇంజనీరింగ్ విభాగం, ట్రైకార్, ఎంఎస్‌ఎంఈ శిక్షణ విభాగం, గిరిజన మత్స్య పారిశ్రామిక సొసైటీల ఏర్పాటు, అర్హత కలిగిన అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలు, ప్రకృతి వ్యవసాయం, గిరి వికాసం, గిరిజన సహాయ నిధి అటవీ హక్కుల చట్టం, పోడు భూములు తదితర ఎన్నో కార్యక్రమాలను ఏర్పాటు చేయించి ఐటీడీఏ ద్వారా గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు, ఆటపాటలు అందరినీ అలరింపజేశాయి.



ఐటీడీఏలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న పీఓ

సర్పంచ్ సేవలు అభినందనీయం



కొండాయి సర్పంచ్ వెంకన్నను సన్మానిస్తున్న పీఓ

కొండాయి సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు వరదల సమయంలో ముందస్తుగా గ్రామస్తులను అప్రమత్తం చేసి చాలా మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారని పీఓ వెల్లడించారు. ఆయన సేవలు అభినందనీయమన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శి సతీష్, ప్రాజెక్టు నగర్‌కు చెందిన సాంబయ్య, లక్ష్మిలు కూడా విద్యార్థులను కాపాడారన్నారు. కొండాయి హెడ్మాస్టర్ పాయం మీనయ్య పిల్లలను రక్షించారన్నారు. అలాగే వరద బాధితులకు అండగా నిలబడి సేవలు అందించిన అధికారులందరికీ పీఓ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ వసంతరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఏఓ దామోదరస్వామి, ఎస్‌ఓ రాజ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారి హేమలత, ఎస్‌డీసీ వెంకన్న, విద్యా విభాగం డిప్యూటీ డైరెక్టర్ పోచం, ఏటీడీఓ దేశి రామ్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్, పీసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, వ్యవసాయ శాఖ ఏఓ వేణుగోపాల్, ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న గిరిజన విద్యార్థినులు



ఆదివాసీల సంప్రదాయాలను చూపుతూ..



కార్యక్రమాలను తిలకిస్తున్న పీఓ అంకిత్, తదితరులు

ఉచిత దంత వైద్య శిబిరానికి స్పందన


మౌత్‌వాష్, పేస్టులు అందజేస్తున్న డాక్టర్ గిరిధర్‌రెడ్డి

హన్మకొండ చౌరస్తా: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ విజయటాకీస్ రోడ్డులోని ఎస్‌వీఎస్ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గిరిధర్‌రెడ్డి పాల్గొని పలువురికి పరీక్షలు చేశారు. ఉచితంగా పేస్టులు, మౌత్‌వాష్‌లు, మందులు పంపిణీ చేశారు. దంత సంరక్షణపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అలరించిన ఆర్య నాటిక


నాటికలోని ఓ సన్నివేశం

హన్మకొండ కల్చరల్ : 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్ ఓరుగల్లు శారదా నాట్యమండలి ఆధ్వర్యంలో సోల్జర్ షఫీ మహమ్మద్ రచించి దర్శకత్వం చేసిన ఫ్రీడమ్ ఫైటర్ నీరా ఆర్య నాటిక ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. మంగళవారం రాత్రి పోతన విజ్ఞాన పీఠంలో నాట్యమండలి అధ్యక్షుడు జేఎస్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన నాటక ప్రదర్శనలో సురభి హారిక, రేలారే శాలిని, జూలూరి నాగరాజు, సుధాకర్, అశోక్‌కుమార్, మధు, విజయరాజ్, సురేష్, లింగమూర్తి, రవికుమార్, శివ, సంగీతం సురభి నాగరాజు, లైటింగ్, సెట్టింగ్ సురభి సంతోష్ అందించారు. అనంతరం విశ్రాంత లెఫ్టినెంట్ కల్నల్ రాజశేఖర్, ఎక్స్‌సోల్జర్ మనోజ్ ప్రభాకర్, బిట్ల వేణుగోపాల్, సుబేదార్ మల్లేశాన్ని సన్మానించారు.

ముగిసిన కార్తీక్ అంత్యక్రియలు


కార్తీక్ (ఫైల్)

టేకుమట్ల : మండల కేంద్రానికి చెందిన ఆర్మీ జవాన్ కొలుగూరి కార్తీక్ (31) శనివారం రాత్రి ఉత్తరాఖండ్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం విధితమే. కాగా, ఆర్మీ అధికారులు ఉత్తరాఖండ్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కార్తీక్ పార్థివదేహాన్ని హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. అక్కడి నుంచి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్‌లో మండల కేంద్రానికి తరలించారు. మంగళవారం సాయంత్రం కొనసాగిన కార్తీక్ అంతిమయాత్ర రాత్రి 9.30లకు ముగిసింది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కడసారి వీడ్కోలు పలికి కన్నీటి పర్యంతమయ్యారు. కాగా, కార్తీక్ పార్థివదేహం మండల కేంద్రానికి చేరుకోగానే భార్య ప్రవళిక బంధువులతో కార్తీక్ కుటుంబ సభ్యులకు గొడవ మొదలైంది. ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చేటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు.

ఉత్తములకు ప్రశంస పత్రాలు


సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి

జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో వచ్చిన వరదల సమయంలో ఉత్తమ సేవలు అందించిన పలు శాఖలకు చెందిన ఉద్యోగులు, అధికారులకు స్వాతంత్య్ర వేడుకలను పురస్కరించుకొని ప్రశంసపత్రాలు మంగళవారం అందజేశారు. రాష్ట్ర స్థాయిలో పలువురు సీఎం చేతుల మీదుగా అందుకోగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ప్రభాకర్‌రావు చేతుల మీదుగా మరికొందరు అందుకున్నారు. అదే విధంగా ఐటీడీఏ పీఓ అంకిత్ నుంచి మరో ముగ్గురు ప్రశంస పత్రాలు అందుకున్నారు.

– ములుగు/ఏటూరునాగారం


అవార్డు తీసుకుంటున్న ఓఎస్డీ అశోక్ కుమార్


ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్


ములుగు డీఎస్పీ రవీందర్


హెడ్మాస్టర్ పాయం మీనయ్య


వెంకటాపురం(కె) పంచాయతీ కార్యదర్శి సంజీవరావు


అవార్డు తీసుకుంటున్న పస్రా సీఐ శంకర్


వెంకటాపురం(కె) ఎంపీడీఓ అడ్డూరి బాబు


ఏటూరునాగారం తహసీల్దార్ వీరస్వామి


పీఓ నుంచి అవార్డు తీసుకుంటున్న మేడారం జీపీ కార్యదర్శి సతీష్


ఎస్‌ఓ రాజ్‌కుమార్


ఐటీడీఏ పీఓకు స్వాగతం పలుకుతున్న స్కౌట్ అండ్‌గైడ్స్


జెండావందనం చేస్తున్న పీఓ, అధికారులు


జెండా వందనం అనంతరం మాట్లాడుతున్న పీఓ అంకిత్


నృత్యాలను తిలకిస్తున్న విద్యార్థులు


భూపాలపల్లిలో చిన్నారుల నృత్యం


భూపాలపల్లిలో జాతీయ జెండాతో..

పాముకాటుతో యువకుడి మృతి

● ఇబ్రహీంపూర్‌లో ఘటన


మహేష్ (ఫైల్)

రఘునాథపల్లి: పాము కాటుతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని ఇబ్రహీంపూర్‌లో జరిగింది. గ్రామానికి చెందిన దొరగొల్ల ఎల్లయ్య, లక్ష్మి దంపతులకు ఒక కుమారుడు మహేష్ (27), ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. తల్లిదండ్రులు వ్యవసాయంతో పాటు గొర్రెల పెంపకంతో జీవనం సాగిస్తున్నారు. తల్లిదండ్రులకు చేదోడువాడుగా ఉండే మహేష్ మంగళవారం గొర్రెలను మేపేందుకు వెళ్లాడు. గ్రామ పెద్ద చెరువు కట్ట చివరన గొర్రెలను మేపుతుండగా మహేష్‌కు పాము కాటువేసింది. తనకు పాము కాటువేసినట్లు స్నేహితులకు ఫోన్ చేసి తెలిపాడు. ఘటనా స్థలిలోనే అస్వస్థతకు గురైన మహేష్‌ను స్థానికులు జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. కాగా, అందరితో కలివిడిగా ఉండే మహేష్ మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


మధుకర్ మృతదేహం

ఎల్కతుర్తి : అప్పులు, ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళవారం మండలంలోని గోపాల్‌పూర్‌లో జరిగింది. గ్రామానికి చెందిన పెండ్యాల మధుకర్ (35) వ్యవసాయం, కుటుంబ అవసరాల నేపథ్యంలో విరివిగా అప్పులు చేశాడు. ఎలా తీర్చాలని కొంత కాలంగా మదనపడుతున్నాడు. ఈ విషయమై సోమవారం సాయంత్రం దంపతుల మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన మధుకర్ వ్యవసాయ పొలం వద్ద మంగళవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోదారి రాజ్‌కుమార్ తెలిపారు.

చిన్నారిని ఢీకొన్న కారు

● పరిస్థితి విషమం


తీవ్రంగా గాయపడిన నందిని

గూడూరు: జాతీయ రహదారి దాటుతున్న ఓ చిన్నారిని కారు ఢీకొంది. ఈ ఘటనలో ఆ బాలిక పరిస్థితి విషమంగా మారింది. మండలంలోని మర్రిమిట్టకు చెందిన చింత నర్సయ్య, హేమలత దంపతుల కూతురు నందిని ఆ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటోంది. మధ్యాహ్నం సమయంలో ఎస్‌హెచ్‌కు పక్కన ఉన్న పాఠశాల నుంచి రోడ్డు దాటుతోంది. ఈ క్రమంలో నర్సంపేట వైపు నుంచి వస్తున్న భద్రాద్రి కొత్తగూడేనికి చెందిన కారు బాలికను ఢీకొంది. దీంతో గ్రామస్తులు వెంటనే బాలికను వరంగల్‌లోని ఓ ఆసత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. కారుతో పాటు అందులో ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

సమాజహితానికి కవులు కృషి చేయాలి

● డాక్టర్ అంపశయ్య నవీన్


కవి సమ్మేళనంలో పాల్గొన్న అంపశయ్య నవీన్

హన్మకొండ కల్చరల్ : సమాజహితానికి కవులు కృషి చేయాలని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ అన్నారు. మంగళవారం హనుమకొండ పద్మాక్షి దేవాలయం రోడ్‌లోని డాక్టర్ జగదీష్‌బాబు ఆస్పత్రి సమావేశపు హాల్‌లో స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మతసామరస్యం, జాతీయ సమైక్యతకు ప్రతీకగా గంగా, జమునా, తెహజీబ్ పేరుతో కవిసమ్మేళనం, ముషాయిరా నిర్వహించారు. వరల్డ్ పీస్ సొసైటీ వ్యవస్థాపకుడు మహ్మద్ సిరాజుద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంపశయ్య నవీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 40 మంది కవులు పాల్గొని కవితాగానం చేశారు. అనంతరం నిర్వహకులు సిరాజుద్దీన్, రవికుమార్ కవులను సన్మానించారు. సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

పంద్రాగస్టు స్పెషల్ టిఫిన్

● త్రివర్ణ ఇడ్లీ..పూరీ


ఉడిపి హోటల్‌లోని త్రివర్ణ ఇడ్లీ
మూడు రంగుల్లో పూరీ

పరకాల: ఒక్కొక్కరు ఒక్కో రకమైన దేశాభిమానం ప్రదర్శిస్తుంటారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని శ్రీరామ ఉడిపి హోటల్ యాజమాని జాతీయ పతాకాలు, బెలూన్లతో అలంకరించడంతోపాటు మూడు రంగుల ఇడ్లీ..పూరీలతో కస్టమర్లను ఆకట్టుకున్నాడు. పంద్రాగస్టు స్పెషల్ టిఫిన్ అంటూ కస్టమర్లు హాయిగా తినేశారు.

కోర్టులో జెండావందనం..


కోర్టులో జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న హనుమకొండ జిల్లా న్యాయమూర్తి కృష్ణమూర్తి, పాల్గొన్న న్యాయమూర్తులు, హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు. -వరంగల్ లీగల్


కోర్టులో జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న వరంగల్ జిల్లా న్యాయమూర్తి కె.రాధాదేవి, న్యాయమూర్తులు, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌మోహన్, కార్యదర్శి యాకస్వామి, సిబ్బంది తదితరులు.

‘తూర్పు’ నుంచి గణేశ్‌కు అవకాశం కల్పించాలి

● మంత్రి కేటీఆర్‌ను కలిసిన బ్రాహ్మణ సంఘాల నాయకులు


మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న బ్రాహ్మణ సంఘాల నాయకులు

రామన్నపేట/హన్మకొండ: వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వద్దిరాజు గణేష్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమ శాఖ మంత్రి కేటీఆర్‌కు బ్రాహ్మణ సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు మంగళవారం సిరిసిల్లలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్‌ను బ్రాహ్మణ సంఘాల నాయకులు కలిశారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి రాజకీయపరంగా సముచిత స్థానం కల్పించాలని, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ, వరంగల్ జిల్లాలో బ్రాహ్మణ జాతిని ఏకతాటి పై తీసుకువచ్చిన వద్దిరాజు గణేష్‌కు వరంగల్ తూర్పు టికెట్ కేటాయించాలని కోరారు. సీఎం కేసీఆర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగు ఉపేంద్రశర్మ, జగన్‌మోహన్ శర్మ, లక్ష్మణ్ శర్మ, వెంకటేశ్వరరావు, సత్యమోహన్, శ్రీనివాసాచారి, పి.శ్రీనివాసరావు, శ్రీకాంత్, శరత్, శిరీష్, నాగేందర్, జయప్రసాద్ రావు, శ్రీనివాస్‌రావులు పాల్గొన్నారు.

కేంద్ర పురావస్తుశాఖ నిర్లక్ష్యం..

● శిల్పాల ప్రాంగణంలో ఎగరని జాతీయ జెండా
● పర్యాటకుల అసహనం


మధ్యకోట శిల్పాల ప్రాంగణంలో బోసిపోయి కనిపిస్తున్న స్తంభం

ఖిలా వరంగల్ : కేంద్ర పురావస్తుశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఖిలావరంగల్ మధ్యకోట శిల్పాల ప్రాంగణంలోని స్తంభం వెలవెలబోయింది. ఇక్కడ ఏర్పాటు చేసిన స్తంభంపై స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరలేదు. కేవలం రాతి కోట ఉత్తర ద్వారా సమీపంలోని కోట బురుజుపై పురావస్తుశాఖ అధికారి తాత్కాలిక జెండా చేతపట్టి ఫొటోలు దిగారని పలువురు జాతీయ వాదులు ఆరోపిస్తున్నారు. కాగా, మంగళవారం వరంగల్ ఉమ్మడి జిల్లాతోపాటు దేశ, విదేశీయులు పర్యాటకులు భారీ సంఖ్యలో చేరుకోగా బోసిపోయి కనిపించిన ఎత్తయిన జెండా స్తంభాన్ని చూసిన వారు అసహనం వ్యక్తం చేశారు. దీనిపై కేంద్ర పురావస్తుశాఖ.. రాష్ట్ర సూపరిండెంటెంట్ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి


సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలు

ఎంజీఎం : వైద్య ఆరోగ్యశాఖలో 20 ఏళ్ల నుంచి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయాల ఎదుట ఏఎన్‌ఎంలు సమ్మె ప్రారంభించారు. సమ్మెలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదనాయక్ మాట్లడుతూ రెండో ఏఎన్‌ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్‌ఎంలు, యూరోపియన్ ఏఎన్‌ఎంలు, ఇతర అన్ని స్కీంలలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలు రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ కాకుండా, సమాన పనికి సమాన వేతనం అమలు కాకుండా నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 31న కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇతర ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించామన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. సమ్మెకు అన్ని ట్రేడ్, క్యాడర్ యూనియన్లు పద్ధతుగా నిలిచి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రభావతి, సరోజ, నర్మద, విజయలక్ష్మి, రోజీ, వరలక్ష్మి, సునీత, విజయ, రజిత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి ఎంపీపీ సునీతపై హత్యాయత్నం

హసన్‌పర్తి: హసన్‌పర్తి ఎంపీపీ కేతపాక సునీతపై హత్యాయత్నం జరిగింది. గ్రామానికి చెందిన సమీప బంధువు కోర్నెల్ ఆమెపై కత్తితో దాడికి యత్నించారు. మండలంలోని మల్లారెడ్డిపల్లిలో సోమవారం రాత్రి కోర్నెలు మేనకోడలు శారీ ఫంక్షన్‌జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కుటుంబీకులతో పాటు ఆమె బంధువులు కూడా వెళ్లారు. అయితే అక్కడ కోర్నెల్‌కు ఎంపీపీ బంధువుకు గొడవ జరిగింది. దీనిని అవమానకరంగా భావించిన కోర్నెలు తన కుటుంబసభ్యులతో కలిసి ఎంపీపీ ఇంటికి వచ్చి ఆమెపై కత్తితో దాడికి యత్నించాడు. ఈ క్రమంలో ఇరుర్గాల మధ్యగొడవ జరిగింది. ఈ ఘటనలో కోర్నెలుకు తీవ్రగాయాలు కాగా ఎంజీఎం తరలించారు. కాగా, ఎంపీపీ సునీతతో పాటు ఆమె భర్త రాజు మరో ఆరుగురు తనపై దాడి చేశారని కోర్నెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అలాగే, తనపై కత్తితో దాడి చేశారని కోర్నెల్‌తో పాటు మరో ఇద్దరిపై ఎంపీపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.